కథానిక

అంతరం

'కరుణ'

"లేయ్ రిక్షా"

"అయ్యా...వత్తున్నానండి"

రిక్షా అక్కడివరకూ లాక్కొస్తేగాడు పత్తిగాడు. ఉదయంనుంచీ కడుపులో ఏం పడలేదు. ఆకలిగావుంది వాడికి.

"పొద్దుట్నుంచీ గెంజిలేదు"

"త్వరగా రారా..."

"దీన్లల్లి సిగ్గోరి ... యింకా యీబాబ్నాప్పి అట్టాగే వుండది ...అయ్యా... అయ్యా...ఎక్కండిబాబూ"

"కోర్టుదగ్గర కేం కావాలి?"

'తమకి తెలియన్దేనుంది బాబయ్యా!'

'అర్నీ తుదరన్. కరక్టుగా ఓమాట కిష్టు!'

'పన్నెండణా లిప్పించండి.'

'హూర్నీ ?!'

'అవునండీ...మార్కెట్ కాడ్నుంచి కూప్పావలా యివ్వకపోతే ఎట్టాగండీ?'

'ఇక్కడ్నుంచీ ... కోర్టు కూ పన్నెండ్నాలివ్వాలా!' నిర్లక్ష్యంగా అన్నాడా పెద్దమనిషి.

"సర్రండిబాబూ...హూకోండి,పదవాలిప్పించండి."

"ఉహుఁ...మాట్లాడిస్తాను. ఇష్టమైతేరా. లేకపోతే మా పేయ్!" అదియా నీకుగనుక యిస్తున్నాను అన్నధోరణిలో అన్నాడా వ్యక్తి ప్రక్కనున్న మనిషి వైపు చూస్తూ.

'అంతే....యింకేంరా నీకూ! కూడ్నాలి చాలదూ!" అన్నాడు ప్రక్కనున్న పొట్టిపొట్టెటూరి మనిషి. పెండట లేకమాడిన ఆయన్ని పమర్థిస్తో.

'రాంపు బాబూ'

'సర్లే కుబ్బన్నా...మరొక్క నిముషంలో పిటీబస్సొస్తూంది వుండు. అందులోకి పోదాం.' పొట్టిపొట్టెటూరు మనిషిని సముదాయించి, పత్తిగాడికి ఓ నిర్లక్ష్యపు చూపు విసిరేడాయన్ని.

పత్తిగాడు గుండె చివుక్కుమంది.

దీన్లల్లి సిగ్గోరి...తమ చిటీబస్సులోటి. కంపేత్తన్నయి...

యీ చేరంకూడా పోతే ఎట్టా! అనుకుని రాజీయత్నంలో పడ్డాడు.

పిటీబస్ ఎక్కుడామనుకున్న పెద్దమనిషికి తెలుసు. పిటీబస్ ఇంకొంతసేపటికి వచ్చేదీ, వచ్చినా అందులో ఎంత స్థలం వుండేదీను.

'పలే... ఆకరిమాట... అర్నాలిప్పించండి...' యివ్వకపోతే వెళిపోతాన్నన్న ధోరణి కనబరుస్తూ, రిక్షా వెనక్కి తిప్పుతూ అడిగేడు పత్తిగాడు-గతిలేక.

'అయిదణాలిస్తానబ్బీ..' యింకా చేర కూడుకున్నాడు. కిస్సుమన్నాడు పత్తిగాడు-సహనం చచ్చి కడుపులు కాల్చేసే ఆకలి, వాడి ఆడదానికి జ్వరం అన్న జ్ఞాపకం, కాలునొప్పి, వాడి సహనాన్ని కంపేశాయి.

'పల్లండీ అచిటీ బస్కెక్కిద్దురూ..'

రిక్షా పూర్తిగా వెనక్కి తిప్పేడు.

చేరకూడిన పెద్దమనిషి రిక్షావాళ్ళం కర్నీ కలిపి మనసులో తిట్టుకున్నాడు. పత్తిగాడు వెళిపోతున్నాడు.

"అలేయ్ ఆగరా...ఆగు...ఈ పెద్ద పూళ్ళోరిక్షావాళ్ళతో మాట్లాడలేం ... తిప్పు తిప్పు..'

యిద్దరూ రిక్షా యెక్కి-పల్లెటూరి పొట్టిపొట్టెటు మనిషికి దిగులుగా వుంది. 'యెంత డబ్బూ, కోర్టులకీ, ప్లీడర్లకీ, ఎగ్జామినర్కీ ప్లీడర్లకీ చాలడంలేదు. ఇంకా ప్లీడరు గుమాస్తాల అల్లుళ్ళకూడ ఎక్కడ మేపేది...యీ కాస్తదూరం నడవలేదూ? వెధవ పోయీకాలం. యిక్కడ్నుంచి యిక్కడికి రిక్షా...రిక్షా కావాలి..." అనుకుంటున్నాడు. అతడికి మంటగా వుంది.

పత్తిగాడికి కోపంగా వుంది.

ఒళ్ళుకి పోతోంది.

కడుపు కాలిపోతోంది.

పొద్దుట్నుంచీ గెంజిలేదు.

నిన్నట్నుంచీ చేరంలేదు.

'పేగంతా పోసిరా బాయిరా కోట్టకు పేరుయిపోతోంది.

'ఆఁ...అర్నాలిత్తాను - అరిజెంట్ గా వెల్లాలి-' గొణుక్కున్నాడు పత్తిగాడు కొప్పెడుతున్న కాలిని లెక్కచేయకుండా వుండాలని ప్రయత్నిస్తూ.

రిక్షా తాపీగానే పోతోంది.

'ఓరి తండ్రీ నిన్నేగ్రా బాబూ. కాస్తంత త్వరగా పద. సమయానికి హాజరుకపోతే కొంపలంటుకుంటాయ్.' లబోదిబో మన్నాడు పల్లెటూరి పొట్టిపొట్టెటు మనిషి.

ఓ రిక్షా పత్తిగాడి రిక్షా ప్రక్కనుండి రయ్యని దూసుకుపోయింది. 'అలా పోనివ్వరా' మొదట చేరకూడిన పెద్దమనిషి జ్ఞాపించాడు.

పొత్తిమీద ఎండ చుర్రుమనిపిస్తోంది.

'ఆఁ' నిర్లక్ష్యంగా అన్నాడు పత్తిగాడు.

కాలు నొప్పి.

"యేదో బాస్పత్రి. కూసీవంగు నీల్లేసి దిగేత్తారంతే ... ఘూత్తి ..." గొణుక్కున్నాడు పత్తిగాడు.

కాల్లెక్కు పెట్రోలు బంకుదగ్గరకు చింది రిక్షా.

రిక్షా తొక్కటం ఆపి దిగేడు పత్తిగాడు.

"ఉఁ...యేంకవ్వింది?" పొట్టిపొట్టెటు మనిషి అడిగేడు.

"యిదంతా అప్పండి ... లాగాల" నుకున్నాడు. "ఇదో ఆలస్యం" విసుక్కున్నాడు పల్లెటూరు పొట్టిపొట్టెటు మనిషి.

'ఆఁ...అర్నాలిత్తా నగానీ...' గట్టి దాహం, ఆకలి, కాలునొప్పి, అన్నీ మరిచిపోయాడు పత్తిగాడు.

'రండి బాబూ' సంతోషంగా ఆహ్వానించేడు.

రాజుబాబు రిక్షా ఎక్కేడు.

పత్తిగాడికి తెలుసు - పెద్దవారికీ, అంటే డబ్బులున్నవారికి ఎక్కడికీ అని అడక్కూడదని.

రిక్షాపలుపుగా త్రొక్కుతున్నాడు కాలు నొప్పెడుతోంది.

తలవేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

రిక్షా సర్రున జారుతూ పెట్రోలు బంక్ దగ్గరకు వచ్చింది. రాజుబాబు యివ్వబోయే డబ్బుల్ని గురించి యోచిస్తున్నాడు పత్తిగాడు.

'నిన్నేరా...'

'బాబు...'

'ఇటు. కె. జి. హెచ్. కి పోనీ'

చెక్ పడింది - రిక్షాకి, పత్తిగాడి ఆలోచనలకీను - రిక్షా ఎడమవైపుకు తిప్పేడు పత్తిగాడు.

ఎదురుగా గుండె కారత్రించే ఆప్.

పత్తిగాడిలాంటి కాళ్ళ బ్రతుకుల్లో రేపు లాంటి ఆప్.

'ఆరి దీన్లల్లి పిరదరగా ... యకడకు కట్టేద్రా ఈ రోడ్డు?' మనసులో తిట్టుకున్నాడు పత్తిగాడు అమాయకంగా.

పీటు మీదనుంచి దిగేడు.

లాగడం ప్రారంభించాడు రిక్షాని.

తూలిపోయాడు ఆకల్తో. ఆపుకుని రెండుచేతుల్లోకి బలాన్ని పుంజుకుని లాగడం ప్రారంభించేడు.

కళ్ళు చీకట్లుకమ్ముకున్నాయి.

కళ్ళు విపరీతంగా వేడెక్కిపోయింది.

ఆవిర్లు చిమ్ముతోంది.

లాగుతున్నాడు.

విశ్వేశ్వరా కాఫీబర్క్స్ దగ్గరకు వచ్చేడు.

చెమట కళ్ళల్లోకి దిగి మండుతున్నాయి.

ఆకిన పెదవులకు ఉప్పుగా తగుల్తోంది చెమట.

ఎదురుగా నోరు తెరిచిన భూతం లాంటి నల్లని తారోడ్డు.

కరిగిన తారలోపడే కాళ్ళు పూడిరావడంలేదు.

మంట...

మంట...

ఆకలి మంట.

ఎదురుగా కాళ్లు వస్తున్నాయి.

అందులోంచి నమస్కారాలు వస్తున్నాయి.

రాజుబాబు అందుకుంటున్నాడు వాటిని ఒంటి చేత్తో.

కొడిగట్టుక పోతున్న జీవాన్ని అరిచేతుల్లోకి లాక్కొని రిక్షా లాగుతున్నాడు పత్తిగాడు.

అంతబాధలోనూ వాడికి గర్వంగా వుంది.

'రాజుబాబు లాంటోడు కూ బాబు డెక్కడు' అదీ వాడి గర్వకారణం!

తుప్పున పుమ్మేశాడు పెదవుల్లోకి జారుతున్న చెమటని.

రెండోవ్యక్తి ఏదో అన్నంటు పనున్నట్లు వెనక్కి తిరగకుండా లోనికి పోయాడు గబగబా.

"మరెంత యివ్వాలి? అపలెంతకు మాట్లాడుకున్నాం?

"మాటాడు కున్నాంలెండి...ఎంత కష్టమో, ఎంత దూరమో నూకాలుగా."

పత్తిగాడికేసి చూడేసరికి ఎందుకో జాలివేసిందాయనకు. ఇంకో అణాకలిపి, ఏణ్ణాలా రిక్షాసీటు మీదపెట్టి 'తీసుకో' అనేసి ఆయన లోనికి నడవడం ప్రారంభించాడు.

ఆ డబ్బులు తీసుకుని ఒక్కసారి నిట్టూర్చేడు పత్తిగాడు. వెనక్కితిప్పేడు రిక్షా.

కళ్ళు తిరుగుతున్నాయి.

టీ త్రాగాలనుకున్నాడు.

ఏడు అణాలు...

టీ తాగేస్తే...ఇంకా అరణాలే మిగిలేది...

ఆలోచిస్తున్నాడు టీ త్రాగాలా వద్దా అని.

'ఒలేయ్' ఎవరో పిలుస్తున్నారు.

ప్రక్కకి తిరిగేడు.

రాజుబాబు!

'సక్కతోక తొక్కేవ్రా పత్తిగా' తనని తానే అభినందించుకున్నాడు పత్తిగాడు.

వాడికి బలే గర్వంగా వుంది. అవునుమరి...ఎప్పుడూ తిగబిగలాడే కాళ్లలో తిరిగే రాజుబాబు యీరోజు పత్తిగాడి ఎక్కబోతున్నాడు.

పత్తిగాడు ఇహంలో వున్నాడు.

చేతిలోని డబ్బులకేసి చూచేడు.

ఎన్నో పూహల్తో...

ఎన్నెన్నో ఆశల్తో...

మూడు అయిదు నయాపైసల కాసులని!

పరికొత్తవి!!.....

—శ్రీ కడాల్ల వేమయ్య

బావినుండి

ఎటుపోతున్నాడు మనిషి

—"కౌముది"

దొంగరాళ్ళతో బ్రతుకులు
తూస్తున్నది నాగరికత!
ఇత్తడినే పుత్తడిగా, చూ
పిస్తున్నది సభ్యత!
మ్రింగ మెతుకులేక కృంగి
కృశిస్తుంది సౌజన్యం!
మతమదాంధ్య కులుముకున్న
మనోగహ్వరాలలోన
పట్టుపగలు తిరుగుతుంది
పక్షపాత హర్యక్షం!
మాటకు జీవం పోసిన
మహాకవికి విలువలేదు
ఉన్నత సాహిత్య శిఖ
రాధిష్ఠాత! అగస్త్యభ్రాత!
మాటలు కాకట్టుపట్టి
తప్పించుకు తిరగడం
రెప్పలతో దీపమార్చి
తెలియనట్లు నటించడం
రెండే! ఉన్నత విద్యలు!
ఉన్నతి కాంక్షించువాడు
అనుసరింపదగు రథ్యలు!
పూతమెరుగులేని నాతి
రాతియుగం నాటి కోతి
భజంత్రీలు లేనినేత
భత్యఖర్చు లేని 'పేజ'
దొంగరాళ్ళతో బ్రతుకులు, తూ
స్తుంది నాగరికత!
ఇత్తడినే పుత్తడిగా, చూ
పిస్తుంది సభ్యత!

గ్రంథసమీక్ష:

వాస్తవాలు - ఆదర్శాలు

యూరోపులో తాత్విక చింతకు గ్రీసు కేంద్రం. గ్రీకు తాత్వికులలో ప్లేటో ప్రముఖుడు.

ప్లేటో సోక్రటీసు శిష్యుడు. ప్లేటో భావాలేవో, సోక్రటీస్ భావాలేవో విడదీయటంకూడా కష్టం.

సోక్రటీసు వ్రాసిన గ్రంథాలేవీ లేవు. ప్లేటో గ్రంథాలన్నిటా సోక్రటీస్ మనకు కనిపిస్తాడు,

జ్ఞాసులవారు గీతను శ్రీకృష్ణుని పరంగా చెప్పినట్లు, ప్లేటో తన గ్రంథాలన్నింటి, ముఖ్యంగా ఆదర్శరాజ్యాన్ని సోక్రటీసు పరంగా రచించాడు.

గ్రీకుల దృష్టిలో రాజ్యమే మానవ సర్వస్వం. వ్యక్తిజీవితం, వివాహం, కుటుంబవ్యవస్థ సాంఘిక, ఆర్థిక రాజకీయ సైనిక విషయాలు; కళలు, కవిత్వం, తత్వశాస్త్రం, మతం మొదలైనవన్నీ ఈ గ్రంథంలో చర్చించబడినాయి. ఈ అంశాలన్నీ సర్వసమగ్రంగా, ఆదర్శంగా ఉండే ఆదర్శరాజ్యాన్ని గురించిన గ్రీకు భావనకు ప్లేటో ఊహలకు ఈ గ్రంథం ప్రత్యక్ష తార్కాణం.

ప్లేటో క్రీ. పూ 427-347 వాడి వాడు. తన గురువైన సోక్రటీసు, పాలకవర్గ నిరంకుశత్వ ఫలితంగా విషపానం చేసి చనిపోయిన దుర్ఘటనకు ప్రత్యక్ష సాక్షి. అలాంటి గ్రీకు దేశంలో ఉండి నిష్టంలేక పిసిలీ పారిపోయి, అక్కడి రాజుకు ఆదర్శరాజ్య సిద్ధాంతాలు బోధించి, అవమానాలపాలై, బానిసగా విక్రయించబడి, చివరకు అతికష్టంమీద స్వదేశం చేరుకున్న తాత్వికుడు. తనజీవితంలో ఎలాగూ ఆదర్శరాజ్యాన్ని చూడలేనని నిర్ణయించుకుని, తనసిద్ధాంతాలను వ్యాప్తి చేయటానికే జీవితమంతా వెచ్చించినగురువు.

ప్లేటోది ఒకరకమైన సమిష్టి దృక్పథం. ఈ సమిష్టి సమాజం పై పెత్తనం మాత్రం ఆదర్శవంతులైన వ్యక్తులది. వారే తత్వవేత్తలు.

బాలబాలికలను కనటమే తలిదండ్రుల విధి. వెన్నెంటి వారి పోషణ బాధ్యతంతా ప్రభుత్వమే వహించాలి. 30 వ ఏట ఒకసారి, 50వ ఏట, 40వ ఏట మరొకసారి వారివారి శక్తిసామర్థ్యాలను పరిశీలించి ప్రజలందరినీ శ్రామికులుగా సైనికులుగా, తాత్వికులుగా విభజించాలి. ఆ పురుషులను, రూప, గుణ, సంపదలో సమానులైన స్త్రీలతో కలపాలి. ఆ వ్యక్తుల ఇష్టా ఇష్టాలకు ఇందులో ప్రమేయం లేదు. అలా కలిసిన వంతా వాన్ని తిరిగి ప్రభుత్వమే వశం చేసుకుని తర్ఫీదు ఇవ్వాలి.

ఆదర్శ రాజ్యంలో కుటుంబవ్యవస్థకు, స్వంత ఆస్తికి స్థానం లేదు. వ్యక్తిపై సర్వాధికారాలు సమాజానివి.

పిలిలో తాత్వికులు ఉత్తమ శ్రేణికి చెందినవారు. రాజ్యాధికారం వారిది.

"తత్వవేత్తలు పరిపాలకులైతేనో, లేక పరిపాలకులు తత్వశాస్త్రం అధ్యయనం చేస్తేనో తప్ప మానవులకష్టాలు గట్టెక్కవు" అని ప్లేటో సిద్ధాంతం.

జ్ఞానార్జనం, సంగీతం అందరూ అనివార్యంగా నేర్చుకోవాలి. శరీరదార్ఢ్యానికి వ్యాయామం, మానసిక వికాసానికి సంగీతం అవసరం.

శిశువులను శిక్షించరాదు. బాలి తలచిన వారి స్వభావాన్ని మార్చాలి.

వ్యాపారస్తులు-నిజాయితీ ఈ రెండూ పరస్పరం పొసగని విషయాలు.

సౌందర్యం, న్యాయం, ప్రేమ ఈ మూడూ అవిభాజ్యాలు.

కవిత్వాన్ని గురించి, సాహిత్యాన్ని గురించిప్లేటోభావాలుతురింతవిచిత్రంగా ఉంటాయి.

మానవులలోని మంచిని మాత్రమే సాహిత్యం చిత్రించాలి. చెడును ప్రదర్శించ కూడదు. దుర్మార్గులు సుఖపడుతున్నట్లు, సజ్జనులు కష్టాలుపడించినట్లు వ్రాయరాదు. అలా వ్రాసిన హోమర్ వంటి ప్రాచీన కవుల గ్రంథాలలో అవాంఛనీయాలన్నిటి తొలగించాలి.

ప్రకృతిలోని ప్రతివస్తువును దేవునిగా ఆరాధించే మతం హీనమైంది. అలాంటి మతాన్ని బోధించే గ్రంథాలను నిషేధించాలి. ఏకేశ్వరోపాసనను ఆశ్రయించాలి. నిత్యత్వాన్ని బోధించే గ్రంథాలనే రచించాలి.

ఇలా సాగిపోతాయి ప్లేటో ఊహలు.

ఈ ఊహలలో ఏ ఒక్క భావిని ఆధునికులు ఆమోదించలేదు.

ఆదర్శ వ్యక్తుల పెత్తనం క్రింద సమిష్టి సమాజం అనే దృక్పథం నిరంకుశ శక్తుల పరిపాలనకు తాత్విక సమర్థన మాత్రమే, వ్యష్టి-సమిష్టి ప్రయోజనాల సమన్వయాని కిదిమార్గం కాదు.

కుటుంబ వ్యవస్థకు ఎట్టి ప్రాముఖ్య మివ్వని ప్లేటో దృక్పథానికి పురాణులు నాటి గ్రీకు సమాజంలోనే ఉన్నదని పిస్తుంది.

ప్రతిఒక్క గ్రీకు పౌరునికి పదిమంది బానిసల చొప్పున ఉన్న సమాజంలో ప్లేటో నివసించాడు. బానిస వ్యవస్థపై ప్లేటో భావాలు తెలియవు. కాని అతని శిష్యుడైన అరిస్టాటిల్ ఆ వ్యవస్థను సమర్థించాడు. ప్లేటో ఆదర్శరాజ్యంలో స్వతంత్రులైన గ్రీకు పౌరులకే తప్ప బానిసలకు కాదు.

గ్రీకులలో ప్రతి పౌరుడూ అనాడు సైనికుడే. ఏండ్ల తరబడి ఆయుధాలు చేత ధరించి దూరప్రాంతాలలో యుద్ధాలలో గడిపేవాడే.

సమాజంగా నాటి కుటుంబ వ్యవస్థలో స్త్రీ పాత్ర సైనికులను కనటం. అదేవారి పవిత్ర కర్తవ్యం.

ఈ వాస్తవంలో నుంచి ప్లేటో ఒక ఆదర్శాన్ని ఊహించాడు. తాత్వికులకు సైనికులకంటే ఉన్నత స్థానమివ్వడం, కుటుంబ వ్యవస్థనూడదనటం ఆ ఆదర్శం.

ఇదిఎంతో విడ్డూరంగానే ఉంటుంది. అందుకు కూడా ప్లేటోను నిందించ నక్కరలేదు. నాటి సమాజ స్థితిగతులే అలాంటివి.

సౌందర్యం, ప్రేమ, న్యాయం అని భాజ్యాలని ప్లేటోభావన.

సుందరమైన వస్తువును ప్రతివాడూ ప్రేమిస్తాడు. అందులో అన్యాయంలేదు. అది న్యాయమే.

ప్రేమ కేవలం శారీరకం కాదు. మానసికం కూడా. మానసిక ప్రేమ శారీరక ప్రేమ కంటే ఉన్నతమైంది. శరీర సంబంధం లేకుండానే మానసిక ప్రేమ ఏర్పడవచ్చు. ఈ భావమే 'ప్లేటానిక్ లవ్' పేరుతో వ్యాప్తి చెందింది.

సాహిత్యాన్ని సూర్యిప్లేటో భావాలు ఆయన మూల సిద్ధాంతానికి అనుగుణమైనవే. బలహీనతలను కలిగించే ఏ భావమూ, మానవుని చెవిలో దూరరాదు. అతడు వినరాదు, కనరాదు.

తలపులు కిటికీలు మూసిన వాతావరణంలో వ్యక్తులు ఆదర్శపురుషులు కాలేరు. యంత్రాలుగా మాత్రమే మారతారు. మానవీయ భావాలు కక్షులన్నిటికీ పరిపూర్ణ స్వేచ్ఛావికాసాలు కలిగించే సమాజంలో వ్యక్తులు ఔన్నత్య శిఖరాలందుకోగలరు. ఇది నేటి భావన. కాని ప్లేటో భావాలు వేరు.

ఇలా పరిశీలిస్తూ పోతే ప్లేటో భావాలలో చాలా కొద్ది మాత్రమే నిలుస్తాయి. ప్లేటో ఆదర్శాలు నేటికీ ఆదర్శాలు కావని చెప్పెందుకే ఈ సరిశీలన.

ఒకటి నిజం. ప్రాచీన తాత్వికులు వేసిన పునాదులపై నేటి తత్వశాస్త్రం రూపొందింది. పునాదులు లేనిది సౌధంలేదు. అటి పునాదులలో అతి ప్రధానమైనది ప్లేటో తత్వశాస్త్రం.

ఈ గ్రంథం ఒక ప్రాచీన గ్రీకు విజ్ఞాన సర్వస్వం. చదువుతుంటే కావ్యంవలె, నాటకంవలె, తాత్విక గ్రంథంవలె, చరిత్రవలె ఒక్కొక్క పట్టున ఒక్కొక్క విధంగా పడుస్తుంది.

ఇట్టి ఉత్తమ గ్రంథాన్ని సరళమైన తెనుగులో అనువదించి రచయిత మన భామకు గొప్ప సేవ చేశాయి.

—బిలరామమూర్తి.

పిల్లల కథ:

ప్రగల్భాలు

ఎన్. నోసఫ్

ఒక చిన్న పొట్టి బెంచీ మీద కూచుని మిషూత్కా, స్తాసిక్ మాట్లాడుకుంటున్నారు. వాళ్ళు కేవలం మాట్లాడుకోవటంలేదు. ఒకరితో ఒకరు పరదాగా కట్టుకథలు చెప్పుకుంటున్నారు; ప్రగల్భాలలో ఒకరినొకరు మించాలని యత్నిస్తున్నారు.

"నేను సముద్రమంతటా!"అని మిషూత్కా అడిగాడు.

"తొంబై అయిదు. నీకో?"

"నాకు నూటనలభైతే. మొదట్లో నేను చాలా చాలా పెద్దవాణ్ణి తెలుసా? బోర్యామామలాగ. తరవాత చిన్నవాణ్ణయాను అన్నాడు మిషూత్కా.

"మరి నేను మొదట చిన్నవాణ్ణే, పెద్దగా పెరిగిపెరిగి, మళ్ళీ చిన్నవాణ్ణయిపోయాను. మళ్ళీ పెరుగుతాలే," అన్నాడు స్తాసిక్.

"మరి నేను పెద్దవాణ్ణిగా ఉన్నప్పుడు నడుంనిన్ను తీడిపారేసేవాణ్ణి," అన్నాడు మిషూత్కా.

"నేను సముద్రమే తీడేవాణ్ణి!"

"ఇంతేనా? — సముద్రంట! నేను మహాసముద్రమే తీడేసేవాణ్ణి!"

"నాకు ముందు ఎగరటం కూడా చాతనవు."

"ఏదీ? ఎగురు!"

"ఇప్పుడు కాదు మరిచిపోయాను."

"నేనే ఒకసారి సముద్రంలో ప్పానం చేస్తుంటే సొరచేప పట్టేసింది. పిడికిలి పెట్టి దాన్ని ఒకగుద్దు గుద్దాను. అది కాస్తా కాళ్ళకాయపట్టేసి కోరేసింది!" అన్నాడు మిషూత్కా.

"అబద్ధం!"

"కాదు, నిజం!"

"అయితే నువెందుకు చావలేదుమరి?"

"నేనెందుకు చావటం? ఒడ్డుకు తీసి ఇంటికి కొట్టేశాను."

"తలకాయ లేకుండా నే!

"తప్పకుండా, తలకాయ లేకుండానే. నాకు తలకాయెందుకూ?"

"తలకాయ లేకుండా ఎట్లా నడిచావేం?"

"అట్లాగే నడిచాను! తలకాయ లేకుండా ఎందుకు నడవకూడదూ?"

"మళ్ళీ నీకు తలకాయెట్లా వచ్చింది?"

"ఇంకోటి మొలిచింది!

"భలేకోత!" అని స్తాసిక్ అనూయపడ్డాడు. మిషూత్కాన్ను పెద్ద కోతకొయ్యాలని వాడికి అనిపించింది.

"ఒకసారి నేను ఆఫీసులో ఉండగా నన్ను మొపలి మింగేసింది.

"భలేకోత!" అన్నాడు మిషూత్కా.

"ఏమీ కాదు."

"మరి నువ్వు మళ్ళీ ఎట్లాబతికావు?"

"అది మళ్ళీ నన్ను కక్కేసింది."

మిషూత్కా ఆలోచనలో పడ్డాడు. ఎట్లాగైనా స్తాసిక్‌ను మించిన కల్పన చెయ్యాలి. ఆలోచించి, ఆలోచించి చివరకు వాడు, "ఒకసారి నేను వీధిలో నడుస్తున్నాను. ఎటుచూసినా ట్రాము లూ, కార్లు, లారీలూనూ అన్నాడు.

"తెలుసు, తెలుసు. ట్రాము నీమీద గా పోయిందంటావు. ఈ అబద్ధం యితరులకే చెప్పావు."

"అదంతా ఏంకాదు. నేనీకథ చెప్పలేదు."

"అయితే కానీ, కొనియ్యి!"

"అలా వెళుతున్నాను, ఏదీ తగల్లేదు. అంతలోనే ఎదురుగా బస్సు. నేను దాన్ని గమనించక, దానిమీద కాలు వేసి పగలగొట్టేశాను.

"హా-హా-హా! ఏం కోతరా!"

"ఇది కోత కాదేకాదు."

"బస్సును ఎట్లా పగలగొట్టగలిగావురా!"

"అది చాలా బుల్లిది. బొమ్మబస్సు. దాన్ని ఎవరో బుల్లాడు దారంకట్టి ఈడ్చుకుపోతున్నాడు."

కాళ్ళపొదుగున ఉంచే ఇగోర్ అక్కడికి వచ్చి చెంచిమీద కాళ్ళ పక్కన కూచున్నాడు. మిషూత్కా, స్తాసిల్ చెప్పుకునే కబుర్లు విని, విని, "ఏమిటా దిక్కుమాలిన కోతలు! మీకు సిగ్గులేదూ?" అన్నాడు.

"మేమెవర్నీ మోసపుచ్చటం లేదే

(మిగతా 6వ పేజీలో)

దురభ్యాసాలకులోనై, ధాతుపుష్టంచెంది దాంపత్య సౌఖ్యము అనుభవించలేక, శుక్రనష్టము, అత్యుష్ణము, ధాతుదౌర్బల్యము, నరములు బలహీనత, శరీర శిథిలత్వము, గలిగి అంగవరములు బలహీనత చెంది సన్నగిల్లినచో

అశ్వగంధాది తైలం

వాడండి: వీర్యవృద్ధి కలిగించు రసాయనం. సీసా రు 5/- పోను అర్పుణ రు 1-25 అదనం

చరకాశ్రమంఫార్మసీ(ఫోన్: 2248)
గిడీవీధి - సత్యనారాయణపురం
విజయవాడ-3.

నాకాస్

చేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సంల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరమ హంస క్రియలను మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింతకేయుటయేగాక కొంతకాలము వేసిన తిరిగి దూపెట్టదు.

కి ఓ: రు. 3-75, పోస్టేజి ప్రత్యేకం

ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ-3.

జర్మన్ కథలు

అనువాదం:
డాక్టరు. వి. ఎన్. శర్మ

ప్రకాశకులు:
కెంచం పురుషోత్తమరావు,
కార్యదర్శి, భారత-జర్మనీ మిత్రమండలి.
14/41 ఆచారి వీధి, నెల్లూరు.

సుప్రసిద్ధ జర్మన్ రచయితలు ప్రాచీన కాలపు కథలను ప్రకటించి భారత-జర్మనీ మిత్రమండలివారు జర్మన్ కథా సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేశారు.

ఇందులోని "బాలసేన," "బ్లెస్క్ బాలుడు," "జర్మన్ అబ్బాయి," అను కథలు ప్రపంచయుద్ధం జర్మన్ ప్రజా జీవితాన్ని, కుటుంబాలను ఎలావిచ్ఛిన్నం చేసిందో, తత్ఫలితంగా కలిదండ్రులను కోల్పోయిన దిక్కులేని అనాథబాలురు ఎన్ని అగచాట్లకు లోనయ్యారో చిత్రించుకొన్నారు. మూడో కథ అనాథ జర్మన్ బాలునికి రక్షణనిచ్చి, వాడి ముక్కుపుటలనుండి కారుటానికి పారిస్ నగరవాసియైన ప్రెంచి తల్లిగారి ఆవేదనను, ఆసక్తిని, దీక్షను నిరూపించుతుంది. బాలురవి కథలుగా దివాలా తీసిన తుకూరును "రోజా" విదేశం వల్లపడే బాధలను తెలుపుతుంది.

మొత్తంపై ఈ కథలన్నీ చిన్నపిల్లల జీవితంలో ఎదుర్కొన్న సంఘటనలను హృదయానికి హత్తుకునే విధంగా కళాత్మకంగా చిత్రించుతాయి.

డాక్టర్ వి. ఎన్. శర్మగారి తెలుగు

(మిగతా 6వ పేజీలో)

ప్రముఖ రచయిత శ్రీ జి.వి. కృష్ణారావుగారు ఈ గ్రంథాన్ని తెనిగించారు.

సాహిత్య అకాడమీ ప్రచురించిన ఈ గ్రంథం వెల రు. 10-0-0 లు.

దొరకుచోటు:

సాహితీకేంద్రం, తెనాలి.

ఆరోగ్యాభివృద్ధికై తీసుకోవలసిన తక్షణ కర్తవ్యము

పనిలో మీరు అలసిపోవటం...పనిచేయటానికి తగినశక్తిని పొందలేక పోవటం లేక జబుబులతో బాధపడటం...లేక ఒకవేళ ఆహారంమీద ఇష్టంలేక పోవటం లేక మీరు తీసుకున్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణంచేసుకోలేక పోవటం.

ఈపరిస్థితులలో మీరుగనుక రెండు చెంచాల మృతసంజీవనితో వాటుగా చెంచాల మహాద్రాక్షారిష్ట (6 సంవత్సరాల నాటిది) తంపు పేరించిన మొదట మీ ఆరోగ్యం అతిత్వరితంగా అభివృద్ధి చెందును.

సాధనా ఔషధాలయ - ఢక్కా
38, సాధనా ఔషధాలయ రోడ్
సాధనానగర్, కలకత్తా - 48

అధ్యక్ష: డా: కోగేశ్ చంద్రమోహన్
ఎమ్. ఎ ఆయుర్వేదశాస్త్ర,
ఎఫ్. సి. యస్. (లండన్)
ఎమ్. సి. యస్ (అమెరికా) భాగల్పూర్ కాలేజి మాజీ రసాయన శాస్త్రజ్ఞులు.

మృత సంజీవని
మహా ద్రాక్షారిష్ట
(6 సంవత్సరముల నాటిది)

కలకత్తాకేంద్రము: డా: నరేశ్ చంద్రమోహన్
ఎం. బి. బి. యస్.(కాలిఫోర్నియా) ఆయుర్వేదాచార్య.